## సి.యస్.టి.యస్. ప్రభుత్వ కళాశాల

(Accredited by NAAC with B+)

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆం.ప్ర. - 534 447

### అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం – సాంకేతికత

## ప్రత్యేక సంచిక



సంపాదకత్వం :

డా॥ జి. వెంకట లాల్

అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం – సాంకేతికత

ప్రత్యేక సంచిక

సంపాదకత్వం

## డా. జి. వెంకట లాల్

చత్రపతి శివాజీ శ్రీ శతజయంతి ప్రభుత్వ కళాశాల,
జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, 534447

| | |
|---|---|
| Book Title | : **Telugu Sahithyam – Sankethikatha** |
| Editor. | : **Dr. G. Venkata Lal** |
| Book Subject | :Telugu |
| Book Category | : Edited book |
| Copy Right | : Editor |
| First Edition | :September ,2025,Volume-1 |
| Book Size | : B5(Double Crown) |
| Paper | : 21kg, Maplitho NS |
| Price | : Rs.800/- |
| Published by | : Published by: **Sahithyatharangini Telugu Journal** **ISSN:3048-5908** Impact Factor : 5.379(SJIF), Andhra Pradesh, India |
| Contact | : 91 21 03 98 99 |
| E-Mail | : sahithyatharangini@gmail.com |

ISSN Issued by

ISSN National Centre,
National Science Library
CSIR-NISCPR, 14 Satsang Vihar Marg,
New Delhi – 110067

First Edition September, 2025

**Disclaimer:** The Publisher and editor cannot be held responsible for errors or any consequences arising from the use of information in this Book; the views and opinions expressed herein are of the authors and do not necessarily reflect those of the publisher and editors. © All rights reserved. No part of the book may be reproduced, in any form or any means, without permission in writing from the publisher ,Editor, and the author.

**సాహిత్య తరంగిణి**
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

**డా. ఎస్. ప్రసాద్ బాబు, M.Sc., M.Phil., Ph.D.**
**ప్రిన్సిపాల్**
**ఛత్రపతి శివాజీ త్రీ శతజయంతి ప్రభుత్వ కళాశాల,**
**జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. 534447.**



# అభినందన

"తెలుగు సాహిత్యం – సాంకేతికత" అనే అంశంపై ఒక రోజు "అంతర్జాతీయ (ప్రత్యక్ష&అంతర్జాల) సదస్సును తెలుగు శాఖ వారు తేదీ 19-09-2025 నాడు నిర్వహించి, కళాశాల ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టుటకు కృషి చేస్తున్నందుకు తెలుగు శాఖకు అభినందనలు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి "ప్రత్యేక సంచిక" ఆవిష్కరణ చేస్తున్న డా. ఎస్. భరత్ కుమార్ గుప్తా, ఐఏఎస్, డైరెక్టర్, కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ మరియు ఈ సదస్సులో పత్ర సమర్పకులు పాల్గొనుటకు "ఆన్ డ్యూటీ" సదుపాయం కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, సదస్సుకు వన్నె తెచ్చిన డా. పి.వి. కృష్ణాజీ, రీజనల్ జాయింట్ డైరెక్టర్, రాజమహేంద్రవరం వారికి, మరియు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, "తెలుగు సాహిత్యం – సాంకేతికత" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు డిగ్రీ స్థాయిలో ప్రథమంగా నిర్వహించినందుకు కళాశాలను ప్రశంసించిన కళాశాల విద్యాశాఖ, అదనపు డైరెక్టర్, డాక్టర్ చప్పిడి కృష్ణ గారికి ధన్యవాదాలు.

ఈ సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి, సదస్సుకు వన్నె తెచ్చిన పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత "శ్రీ సంజీవ నరసింహ అప్పడు", ప్రభుత్వ తరగతుల నిర్వహణ అధికారి, సాహిత్య పోషకులు, మారిషస్ వారికి, కీలకోపన్యాసం చేస్తున్న డా. గణేష్ తొట్టెంపూడి, ఆచార్యులు, హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం, జర్మనీ వారికి, ప్రత్యేక ప్రసంగికులుగా విచ్చేసిన, శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి,

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

కస్తూరి విజయం పబ్లిషర్స్, మలేషియా వారికి, విశిష్టవక్తగా విచ్చేసిన, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, తెలుగు శాఖ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారికి, ప్రధాన వక్తగా విచ్చేసిన డా యస్. వి. కృష్ణారావు, తెలుగు శాఖ అధ్యక్షులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు వారికి మరియు డా. టి. సత్యనారాయణ, పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

తెలుగు శాఖ ఎల్లప్పుడూ కళాశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తూ ఉంటుంది. అందులో భాగంగా “తెలుగు సాహిత్యం - సాంకేతికత” అనే అంశంపై “అంతర్జాతీయ సదస్సు” కళాశాల స్థాయిలో నిర్వహించడం ముదావహం. ఈ సదస్సులో 86 మంది పత్ర సమర్పకులు విచ్చేసి, తమ పత్రాలను సమర్పించారు. ఈ పత్రాలు అన్నింటిని ఒక ప్రత్యేక సంచికగా “సాహిత్య తరంగిణి” అనే అంతర్జాతీయ పత్రిక **(ISSN No.** 3048-5908**)**లో ప్రచురించడం జరిగింది.

ఈ సదస్సుకు 500 మందికి పైగా ప్రపంచ దేశాల్లోని ఆచార్యులు, అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు అంతర్జాలం ద్వారా మరియు ప్రత్యక్షంగా పాల్గొని కళాశాలకు కీర్తిని చేకూర్చారు. ఈ సదస్సు నిర్వహణలో డా. జి. వెంకట లాల్, తెలుగు శాఖ అధ్యక్షులు మరియు సదస్సు కన్వీనర్ గా వ్యవహరించి, అనతి కాలంలో ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించడంలో వారి కృషి ప్రశంసనీయం. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని దిగ్విజయం చేసినందుకు వారందరికీ ప్రత్యేక శుభాభినందనలు.

**ప్రిన్సిపాల్**

**మరియు**

**సదస్సు సంచాలకులు.**

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

**డా. జి. వెంకట లాల్,** M.A., M.Phil., Ph.D.
**తెలుగు శాఖ అధ్యక్షులు & సదస్సు కన్వీనర్**
**ఛత్రపతి శివాజీ శ్రీ శతజయంతి ప్రభుత్వ కళాశాల,**
**జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.**



# ముందు మాట

"తెలుగు సాహిత్యం – సాంకేతికత" అనే అంశంపై ఒక రోజు "అంతర్జాతీయ (ప్రత్యక్ష&అంతర్జాల) సదస్సు" నిర్వహించాలనే సంకల్పంతో కళాశాల తెలుగు శాఖ పూనుకొని ప్రిన్సిపాల్ గారి అనుమతితో కార్యాచరణ మొదలు పెట్టింది. ఈ సదస్సు అంశాన్ని ఎంచుకోవడానికి కారణం ప్రపంచీకరణలో భాగంగా సాంకేతికత దినదిన అభివృద్ధి చెందుతూ, తెలుగు సాహిత్యానికి తోడ్పడుతుంది. తెలుగు సాహిత్యం ప్రపంచ స్థాయిలో నిలబడడానికి ప్రధాన కారణం సాంకేతిక విప్లవం. ఈ సాంకేతికత ద్వారా ప్రపంచంలో ఏ విషయాన్ని అయినా క్షణాల్లో మన ముంగిట్లో నిలబెట్టుకోవచ్చు. పుస్తక సమీక్షలు గానీ, పుస్తక సేకరణ గాని, సమాచార సేకరణ లేదా చేరవేత గాని క్షణాల్లో జరిగిపోతుంది. వీటితోపాటు విద్యా వ్యవస్థలో కూడా సాంకేతికత మార్పులు చోటు చేసుకున్నాయి. కరోనా ప్రభావంతో ప్రపంచమంతటా సాంకేతికతకు బాగా అలవాటు పడిపోయారు. ప్రతి ఒక్క మానవుడు సాంకేతికతకు లోను కాక తప్పలేదు.

సాంకేతిక విప్లవంతో సామాజిక మాధ్యమాల ద్వారా సాహిత్య అభివృద్ధి బాగా జరుగుతుంది. ఒకప్పుడు సాహిత్యం నేర్చుకోవాలంటే కళాశాల, పాఠశాలలకు లేదా గ్రంధాలయాలకు వెళ్లి శ్రమతో కూడిన విద్యను నేర్చుకునే వాళ్ళం. కానీ సాంకేతిక సౌలభ్యం ద్వారా తెలుగు సాహిత్యంలో సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తూ వీటన్నింటినీ ఒకే చోట కూర్చొని

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

నేర్చుకునే పరిస్థితి ఏర్పడింది. కావున సాహిత్యాన్ని నేర్చుకోవడానికి సాంకేతికత చాలా ఉపయోగకరంగా మారింది. ఈ సాంకేతికత వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ఎంతైనా పుస్తక రూపంలో చదివిన విజ్ఞానం ఉపయోగకరంగా మారుతుంది. సాంకేతికత ద్వారా సౌలభ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యత, నిర్లిప్తత కారణంగా విద్యనభ్యసించడంలో విద్యార్థి వెనకడుగు వేసే అవకాశం కూడా ఉంది. ఈ సాంకేతిక మాధ్యమాన్ని ఎంచుకుంటే ఎనలేని లాభాలు ఉన్నాయి. ప్రపంచాన్ని మన గుప్పెట్లో పెట్టుకునే సౌలభ్యం ఈ సాంకేతికత ద్వారా సాధించవచ్చును.

తెలుగు సాహిత్యంపై సాంకేతికత ప్రభావం చాలా ఉంది. ఎనలేని మార్పులు తెలుగు సాహిత్యంలో కనిపిస్తున్నాయి. ఒకప్పుడు తెలుగు సాహిత్యం చదవాలన్న, వ్రాయాలన్నా చాలా కష్టంగా ఉండేది. సాంకేతికత ప్రభావంతో ఇప్పుడు తెలుగు సులువుగా రాయడం, చదవడం, సాహిత్యాన్ని తెలుసుకోవడం, సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను క్షణాల్లో పొంది, పిడిఎఫ్ రూపంలోనూ చదువుకునే సౌలభ్యం సాంకేతికత వల్ల కలిగింది. అదేవిధంగా విద్యార్థికి విద్య నేర్పించే విధానంలో కూడా సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందులో భాగంగా తరగతుల నిర్వహణ, పరీక్షల నిర్వహణ, సాంస్కృతిక పోటీల నిర్వహణ మొదలైన కార్యక్రమాలన్నింటినీ సాంకేతికత ద్వారానే విద్యార్థి ఇంట్లో కూర్చుని చేసుకునే సౌలభ్యం కలిగింది. అదేవిధంగా అధ్యాపకుడు కూడా ఉన్నచోటునుండే విద్య నేర్పిస్తూ, మూల్యాంకనాలు చేసే పరిస్థితి ఈ సాంకేతికత ద్వారా అభివృద్ధి చెందింది.

ఇందులో భాగంగానే విద్యావ్యవస్థలో ఆన్లైన్ విధానంతో ప్రపంచం మొత్తం నేర్చుకునేలా, తెలుసుకునేలా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ అంతర్జాతీయ సదస్సు కూడా ప్రత్యక్ష విధానంగానే కాకుండా ఆన్లైన్ విధానంలో కూడా నిర్వహించాలని సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో ప్రపంచంలోని నాలుగు దేశాల వక్తలు పాల్గొన్నారు. ప్రధానంగా మారిషస్, మలేషియా, జర్మనీ, సింగపూర్ దేశాలలో తెలుగు సాహిత్యాన్ని బోధించే ఆచార్యులు, ఆరాధించే సాహిత్య పిపాసులు మరియు పోషించే ఉద్దండులు ఈ సదస్సులో వక్తలుగా పాల్గొన్నారు. అదేవిధంగా భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలలోని విద్యావ్యవస్థలలో,

విశ్వవిద్యాలయాలలలో పనిచేస్తున్నటువంటి ఆచార్యులు, అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు 86 మంది తమ పత్రాలను ఈ సదస్సులో సమర్పించారు. పత్ర సమర్పకులు సమర్పించిన పత్రాలను ఒక ప్రత్యేక సంచికగా "సాహిత్య తరంగిణి" అంతర్జాతీయ పత్రిక**(ISSN: 3048-5908)**లో ప్రచురించడం జరిగింది.

ఈ సదస్సులో సమర్పించిన పత్రాలలో తెలుగు సాహిత్యంలో సాంకేతికత అనేది భారత, రామాయణ, భాగవత రచన కాలాల నుండే మొదలైందని, అది అంచెలంచెలుగా ఎదిగి సాంకేతిక మాధ్యమాల ద్వారా వెలసిల్లి, అంతర్జాల రూపంలో ప్రపంచానికి ఉపయోగకారిగా మారిందని పత్ర సమర్పకుల ఉద్దేశం. పత్రికలు, రేడియో, దూరదర్శన్, సినిమా, ఇంటర్నెట్, గూగుల్, యూట్యూబ్, ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ **(X)**, టెలిగ్రామ్, త్రెడ్స్ మొదలైన యాప్ లలో తెలుగు సాహిత్యం సాంకేతికంగా ఎదుగుతుందనే అభిప్రాయాన్ని తమ వ్యాసాలలో వ్యక్తపరిచారు.

సాంకేతికతలో భాగంగానే ముద్రణలోనూ కూడా అనేకమార్పులు చోటు చేసుకున్నాయి. మొదటగా అచ్చు యంత్రాల ద్వారా ముద్రణ చేసేవారు. కానీ అది సాంకేతిక ప్రభావంతో కీబోర్డు, అను ఫాంట్, ఐ లిపి, సి లిపి, మండలి మరియు గూగుల్ ఇండికోడ్ టూల్స్ మొదలైనవి సాంకేతికత ద్వారా అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం గూగుల్ స్పీచ్ టైపింగ్ ద్వారా ముద్రణ జరుగుతుంది. అత్యాధునికంగా వచ్చిన ముద్రణ సౌకర్యం వల్ల, మనం చేతిరాత ద్వారా రాసిన పత్రాలను గాని, పిడిఎఫ్ రూపంలో ఉన్న పత్రాలను గాని, గోడలమీద, బోర్డుల మీద ఉన్న అక్షరాలను గూగుల్ స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే అందులో ఉన్న అక్షరాలు ముద్రణ రూపంలో మారిపోతున్నాయి. వాటిని ఏ భాషలోనైనా అనువాదం చేసుకునే సౌలభ్యం ఉంది. సాంకేతికంగా జరిగిన మార్పులలో ఇది బాగా ఉపయుక్తంగా ఉంది.

తెలుగు సాహిత్య సాంకేతికతలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో మొదటగా నాటకంలోనూ, యక్షగానాల ప్రదర్శనలోనూ, వీధి నాటకాలలోనూ, నృత్యాలలోనూ, నాట్యాలలోనూ, సినిమాలలోనూ సాంకేతికత మొదలైందని తెలుస్తుంది. ఒకప్పుడు పత్రికల్లో

మాత్రమే ఉన్న సాంకేతికత కాలక్రమేణా రేడియో, టేప్ రికార్డర్, దూరదర్శన్, టెలివిజన్, కంప్యూటర్, లాప్టాప్, సెల్ ఫోన్ ద్వారా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలైనటువంటి గూగుల్, యూట్యూబ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, త్రెడ్ వంటి యాప్ ల ద్వారా తెలుగు సాహిత్యం అందరికీ అందుబాటులో ఉంది. తెలుగు సాహిత్య వ్యాప్తి సాంకేతిక పరంగా ఇంటర్నెట్ లో విరివిగా లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా దాగిఉన్న తెలుగు సాహిత్యాన్ని తెలుసుకోవాలన్నా, నలుగురితో పంచుకోవాలన్నా ఇంటర్నెట్ (అంతర్జాల) మాధ్యమంగా సాధ్యపడుతుంది. తెలుగు సాహిత్య వ్యాప్తి ప్రపంచమంతటా వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం సామాజిక మాధ్యమాలు. ఇందులో భాగంగానే మనం నిర్వహించే ఈ అంతర్జాతీయ ప్రత్యక్ష సదస్సును అంతర్జాలం ద్వారా ప్రపంచంలో ఉన్న సాహితీవేత్తలందరూ పాల్గొనే విధంగా ఏర్పాటు చేయబడింది. కావున తెలుగు సాహిత్యానికి సాంకేతికత ఎంతో తోడ్పడుతుందని నేను భావిస్తున్నాను.

ఈ సదస్సును ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిని, ఓడి **(OD)** సౌకర్యాన్ని కల్పించిన డా . యన్. భరత్ గుప్తా, **IAS**, డైరెక్టర్, కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారికి, డా. చప్పిడి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ గారికి, డా. పి.వి. కృష్ణాజీ, రీజనల్ జాయింట్ డైరెక్టర్, రాజమహేంద్రవరం గారికి, శ్రీమతి డాక్టర్ తులసి మస్తానమ్మ **AGO** గారికి, మా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాద్ బాబు గారికి మరియు మా అధ్యాపక మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సదస్సును విజయవంతం చేయడంలో ముఖ్యంగా విదేశీయులైనటువంటి మారిషస్ వాస్తవ్యులు, తెలుగు భాషా పోషకులు, పద్మవిభూషణ్ శ్రీ నరసింహ అప్పడు గారు, జర్మనీ దేశంలోని హెడేల్ బర్గ్, విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పని చేస్తున్నటువంటి డా. తొట్టెంపూడి గణేష్ గారు, వరల్డ్ వైడ్ ప్రెస్ అయినటువంటి కస్తూరి విజయం పబ్లిషర్స్, మలేషియా దేశం నుంచి శ్రీ పామిరెడ్డి శ్రీధర్ గారు మన ఈ సదస్సులో ప్రధాన వక్తలుగా ప్రసంగించారు. అదేవిధంగా సింగపూర్ నుంచి శ్రీమతి పద్మజ నాయుడు గారు ప్రత్యేక సందేశం పంపించారు. భారతదేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయం అయినటువంటి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ పూర్వ

శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య ఎస్. వి. కృష్ణారావు గారు, మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం తెలుగు శాఖ పూర్వ శాఖాధ్యక్షులు డా. తరపట్ల సత్యనారాయణ గారు ఈ సదస్సులో ప్రధానవక్తలుగా ప్రసంగించారు. వీరితోపాటు ప్రపంచంలోని అన్ని దేశాల సాహితి పిపాసులు, ఆచార్యులు అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు ఈ సదస్సులో తమ పత్రాలను సమర్పించి ఈ సదస్సుకు వన్నెతెచ్చారు. కావున వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

ప్రస్తుత సమాజంలో సాంకేతిక ప్రాధాన్యతను తెలియజేయాలన్న సంకల్పంతో విశ్వవిద్యాలయ స్థాయిలో జరగవలసిన ఈ సదస్సును డిగ్రీ కళాశాలల స్థాయిలో నిర్వహించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాము. సమాజంలోని సాహిత్య అభిమానులకు, విద్యార్థులకు ఈ సదస్సు ఉపయోగకరంగా ఉంటుందని కోరుకుంటూ, ఈ సదస్సు విజయవంతమైందని భావిస్తూ అందరికి ధన్యవాదాలు.

**సదస్సు కన్వీనర్**
**మరియు**
**తెలుగు శాఖాధ్యక్షులు**

**సాహిత్య తరంగిణి**

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

## అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం – సాంకేతికత

## (ప్రత్యేక సంచిక)

# విషయ సూచిక


| క్ర.సం. | వ్యాసం పేరు | వ్యాస కర్త పేరు | పుట |
|---|---|---|---|
| 1 | కీలకోపన్యాసం: తెలుగు భాష-సాహిత్యం – ఆధునికత - ఆవశ్యకత | డా. గణేష్ తొట్టెంపూడి | 1 |
| 2 | అంతర్జాలంలో తెలుగు భాషను వాడడంలో గల సాంకేతిక సమస్యలు: అనుభవాలు | ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 9 |
| 3 | తెలుగు భాషా ప్రచారాభివృద్ధిలో సాంకేతికత పాత్ర | ఆచార్య ఎన్ వి కృష్ణారావు | 21 |
| 4 | డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం భవిష్యత్తు దిశ | డా. టి. సత్యనారాయణ | 29 |
| 5 | సాంకేతికాభివృద్ధి ద్వారా మాతృభాషలో ఉపాధి అవకాశాలు | డా. జి. వెంకట లాల్ | 34 |
| 6 | అంతర్జాల తెలుగు రేడియో ప్రసార గూళ్ళు | డా. పి. విజయ కుమార్ | 42 |
| 7 | విద్యార్థి కేంద్రీకృత భాషా-సాహిత్య పాఠ్యాంశాల బోధనలో సాంకేతికత | డా. టి. జాన్ కిరణ్ బాబు | 51 |
| 8 | తెలుగు లిప్యంతరీకరణ - ఖతుల కచ్చితత్వం | డా. మెండా దేవానంద్ కుమార్ | 60 |
| 9 | సాంకేతికతతో తెలుగు భాషా వికాసం : అవకాశాలు, సవాళ్లు | డా. డి. కనక మహాలక్ష్మి | 67 |
| 10 | ఆధునిక సాంకేతిక పుత్రికలు 'ఈ'పత్రికలు | డా. సుంకర గోపాలయ్య | 71 |
| 11 | సాంకేతికతతో తెలుగు సాహిత్య పరిణామం | డా. కే. సోమరాజు | 76 |
| 12 | తెలుగు భాష – సాంకేతికత | డా. పి. వి. లక్ష్మణరావు | 80 |
| 13 | ప్రపంచీకరణ నేపధ్యం - తెలుగులో సాంకేతికతా వికాసం | డా. జి. శై లమ్మ | 91 |
| 14 | తెలుగు సాహిత్య విశ్లేషణలో డేటా సైన్స్ మరియు యంత్ర అభ్యాసం పాత్ర | డా. కోలా శేఖర్ | 97 |
| 15 | తెలుగు భాషా పరిరక్షణ నిలయం – సాంకేతికత | డా. బి. ప్రేమ్ కుమార్ | 102 |
| 16 | సాంకేతిక వెలుగులో తెలుగు భాష | డా. సడ్మేక లలిత | 107 |
| 17 | తాకేతెర చరవాణులలో తెలుగు భాషా వినియోగం | డా. తన్నీరు సురేశ్ | 113 |

| | | | |
|---|---|---|---|
| 18 | తెలుగు సాహిత్యం - డిజిటలీకరణ | పిడతల రామచంద్రుడు | 120 |
| 19 | డిజిటల్ యుగంలో తెలుగు కవిత్వం | షేక్ జరీనా బేగం | 125 |
| 20 | చాట్‌జీపీటీ సమాధానాలు - ఒక పరిశీలన | డా. వుడుము ఝాన్సీ | 129 |
| 21 | తెలుగు సాహిత్యంపై సాంకేతిక ప్రభావం | డా. గౌరారపు శ్రీనివాస్ | 138 |
| 22 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత ఆన్లైన్ తరగతుల ప్రభావం | నిమ్మల గంగాలక్ష్మి | 143 |
| 23 | విద్యా సాంకేతికతతో తెలుగు బోధన: సాహిత్య పరిజ్ఞాన విస్తరణలో ప్రాముఖ్యత | టి. సందీప్ కుమార్ | 147 |
| 24 | తెలుగు సాహిత్యంలో సాంకేతిక పరిణామం: డిజిటల్ యుగంలో భాషా సాహిత్య మనుగడ | డా. ధరంసోత్ సరిత | 154 |
| 25 | తెలుగు సాహిత్య వికాసం - కృత్రిమ మేధ (AI)పాత్ర | మీసరగండ గాయత్రి దేవి | 163 |
| 26 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత | పి. ఏ. సాహిదా భాను | 171 |
| 27 | తెలుగు సాహిత్యం పై సాంకేతికత ప్రభావం దాని ప్రయోజనాలు | కుమార్ రాజా గంజి | 174 |
| 28 | తెలుగు సాహిత్యంలో సాంకేతిక పరిణామాల అన్వేషణ | డా. ఎస్. ఇందిర | 178 |
| 29 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత | ఉమ్మడి శాంతి | 182 |
| 30 | తెలుగు సాహిత్యం- సమాచార సాంకేతికాభివృద్ధి | వోలుమాటి నాగేశ్వరరావు | 187 |
| 31 | తెలుగు సాహిత్యం - వాట్సయాప్ | యం. శ్రీనివాస్ రావు | 192 |
| 32 | గ్రామీణ స్థాయి సాహిత్యంలో సాంకేతికత ప్రాముఖ్యత | డా. ఇడికోజు శ్రీనివాసాచారి | 198 |
| 33 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత: వ్యాప్తి, ప్రయోజనాలు, నష్టాలు విశ్లేషణ | పి. ఉషారాణి | 203 |
| 34 | డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం – సాంకేతికత, ఆన్లైన్ పత్రికలు | డా. గుండిమెడ శ్రీనివాస రావు | 209 |
| 35 | సాంకేతికత – భాషసాహిత్యానికి హృదయం | ఉమ్మడి వెంకటరమణ | 215 |
| 36 | తెలుగు భాష - సాంకేతిక ఉపకరణాలు | తండు శివుడు | 218 |
| 37 | తెలుగువెలుగు దిశగా సాంకేతికత | డా. స్వర్ణలత గొట్టిముక్కల | 222 |
| 38 | జాలంలో జాలువారిన జాబిల్లి వెన్నెలలు - అంతర్జాల తెలుగు పత్రికలు | డా. బి. సుబ్బలక్ష్మి | 227 |
| 39 | గ్రామీణ స్థాయి సాహిత్యంలో సాంకేతికత ప్రాముఖ్యత - లాభాలు, నష్టాలు | వి. వరాల బాబు | 233 |
| 40 | అంతర్జాలంలో తెలుగు సాహిత్య పత్రికలు | నూనావతు పార్వతి | 236 |

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025


| | | | |
|---|---|---|---|
| 41 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత : ప్రయోజనాలు - ప్రమాదాలు | డా. ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి) | 248 |
| 42 | తెలుగు సాహిత్యంపై సాంకేతికత ప్రతికూల ప్రభావాలు, నష్టాలు | సురేష్ అజ్మీర | 253 |
| 43 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత - తీరుతెన్నులు | డా. పాండురంగం కాళియప్ప | 258 |
| 44 | తెలుగు దళిత సాహిత్యం - సాంకేతికత | డా. పొనుగోటి రవికుమార్, | 267 |
| 45 | తెలుగు సాఫ్ట్వేర్ల రకాలు | మేరీ కుమారి | 276 |
| 46 | తెలుగు భాషలో కృత్రిమ మేధస్సు సాంకేతికత వలన ఉపయోగం | డా. కే. సత్య రాజేష్ | 282 |
| 47 | తెలుగు సాహిత్యం - యూట్యూబ్ ఛానళ్ళు | గుత్తికొండ చంద్రకళ | 291 |
| 48 | తెలుగు భాషా సాహిత్యాల సాంకేతికత సంప్రస్థానం | డా. బాశెట్టి లత | 298 |
| 49 | తెలుగు సాహిత్య బోధనలో సాంకేతిక పరిజ్ఞానం - మనోవికాసం | డా. లక్ష్మి అసిరెడ్డి | 303 |
| 50 | తెలుగు సాహిత్యం - సాంకేతిక తీరు తెన్నులు | డా. బూర్గుల స్వరూప | 311 |
| 51 | తెలుగు రాష్ట్రాల్లో సాంకేతికత - గ్రామీణ యువ రైతులు | డా. పెద్దింటి ముకుందరావు | 315 |
| 52 | తెలుగు సాహిత్యం - సాంకేతికత ప్రయోజనాలు | డా. ఎం. రామస్వామి | 321 |
| 53 | సమాచార విప్లవ ప్రతీకలు డిజిటల్ పత్రికలు | డా. జి. వెంకట రమణ | 330 |
| 54 | తెలుగులో - సాంకేతిక వెలుగులు | రాచపూడి జయ సుశీల | 342 |
| 55 | అంతర్జాల పత్రికలు – “విహంగ” కవిత్వం - పరిశీలన | డా. ఎస్. షమీఉల్లా | 350 |
| 56 | మహా భారతంలో సాంకేతికత - ఒక విశ్లేషణ | 1. డా. కవల ప్రేమ కుమారి<br>2. అరుణ కొప్పిశెట్టి<br>3. డా. ఆశీర్వాదం | 358 |
| 57 | తెలుగు సాంకేతిక సాహిత్యానికి ఆద్యుడు పాలకొడేటి సత్యనారాయణ | డా. బి. సరస్వతి | 364 |
| 58 | వివిధ కాలాల్లో తెలుగు సాహిత్యం- సాంకేతిక ధోరణులు | డా. బేతపూడి సుబ్బారావు | 370 |
| 59 | తెలుగు సాహిత్య వికాసంలో డిజిటల్ మాధ్యమాల పాత్ర | డా. డి. లక్ష్మీ నరసింహం | 376 |
| 60 | తెలుగు సాహిత్యం - సాంకేతికత | డా. పి. కమల సుధారాణి | 381 |
| 61 | వచన కవితా సాహిత్య (సాంకేతిక) మాధ్యమం – కవి సంగమం | డా. యం. వెంకట రమణ | 384 |
| 62 | తెలుగు సాహిత్యంలో తెలుగు వికీపీడియా ఆవశ్యకత | 1. డా పెండ్యాల లావణ్య | 389 |

| | | | |
|---|---|---|---|
| | | 2. డా. బూసి వెంకటస్వామి | |
| 63 | సాంకేతిక సాహిత్య బోధన ప్రాముఖ్యత | డా. ఏటూరి భారతి | 393 |
| 64 | వివిధ బ్లాగులు, ఇ-పత్రికలు - తెలుగు సాహిత్యం | డా. యస్. దివిజాదేవి | 397 |
| 65 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత - పరిశీలన | వి. చంద్రిక | 405 |
| 66 | పాఠశాలలో తెలుగు సాహిత్యం పై సాంకేతిక పరిజ్ఞానం | గనుముల తిరుమల రాజు | 408 |
| 67 | సాంకేతిక సహకారం-- తెలుగు సాహిత్య విస్తృతి | డా. జి.వి.ఎస్. జయపాల రావు | 413 |
| 68 | తెలుగు సాహిత్యం - సాంకేతికత | డా. పి. కుమారి నీరజ | 423 |
| 69 | డిజిటల్ మాధ్యమంగా తెలుగు | డా. కొండా రవి | 430 |
| 70 | తొలితెలుగు అంతర్జాల సాహిత్య పరిశోధన- సాంకేతిక విప్లవం | డా. యం. సుధామయి | 435 |
| 71 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు లాభాలు నష్టాలు | డా. యం. మాధవి | 439 |
| 72 | తెలుగు సాహిత్యంలో సాంకేతికత | డా. ఐండ్ల సంధ్య | 442 |
| 73 | సాంకేతికత వలన తెలుగు సాహిత్యానికి కలిగే లాభాలు-నష్టాలు | డా. పరుచూరి విజయలక్ష్మి | 445 |
| 74 | సాంకేతిక సదస్సులో తెలుగు జాలం | శ్రీమతి ఎం. ఎస్. వి సూర్యకుమారి | 449 |
| 75 | वैश्वीकरण के संदर्भ में हिन्दी | डॉ. के. श्याम सुन्द | 451 |
| 76 | मीडिया का प्रभाव हिंदी भाषा का बदलता स्वरूप | डॉ. टी. सुमति | 454 |
| 77 | साहित्य में तकनीकी एवं तकनीकी साहित्य | डॉ. टी. अरुण कुमारी | 457 |
| 78 | तेलुगु साहित्य में 'संकेतिकता | के. शैल | 461 |
| 79 | Face-to-Face Learning and Online Learning: A Comparative Analysis | Dr. P. Sanyasi Rao | 467 |
| 80 | Using Modern Technology in Telugu Language and Literature | Dr. Galla Srinivasa Rao | 474 |
| 81 | The Impact of Technology on Telugu Language and Literature | Bandi Ashok | 480 |
| 82 | Role of Unicode in Telugu Language Computing | Dr. Gandla Vijaya Kumari<br>Prof.G. Narasimhan | 483 |
| 83 | From Palm Leaf to Pixel: The Evolution of Telugu Literature | Dr. Rajamanikyam Katikathala | 492 |

| | | | |
|---|---|---|---|
| 84 | Technological Interventions in Telugu Literature: A Critical Study of Benefits and Limitations | J. Raja Srikant | 498 |
| 85 | Impact of Social Media Platforms on the Growth of Telugu Literature and Literary Communities | Dr. K. Uttamsagar | 502 |
| 86 | Reforms in the Telugu Script: A Literature Review on Historical, Cultural, and Technological Perspectives | 1. Devakanth Pulicherla<br>2. Subbarao Tella | 509 |
| 87 | తెలుగు భాష మరియు సాహిత్య రచన, పత్రికా రచన వాటి ప్రసార, ప్రచార మరియు ప్రచురణ (ముద్రణ) మాధ్యమాలపై సాంకేతిక ప్రభావం | శ్రీ ఏ. సాంబశివ రావు | 514 |
| 88 | శాస్త్ర-సాంకేతిక రంగాలు – భాష | డా. కట్టేపోగు సురేష్ కుమార్ | 525 |
| 89 | తెలుగు సాహిత్యంలో తెలుగు వికీపీడియా వాటి ప్రయోజనాలు | డా. హెచ్. కిషన్ | 532 |
| 90 | డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం భవిష్యత్తు | శ్రీమతి చెల్ల అమల | 536 |

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025


## తెలుగువెలుగు దిశగా సాంకేతికత


**డా. స్వర్ణలత గొట్టిముక్కల**
**SGK ప్రభుత్వ మహిళా కళాశాల,**
**వినుకొండ, పల్నాడు జిల్లా.**
**ఫోన్ నెం: 9951095636.**


**ఉపోద్ఘాతం:** జాతిని సువ్యస్థితం చేసే అంశాల్లో భాష ప్రధానమైంది. వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికి, అతడి అభ్యున్నతికి భాష దోహదం చేస్తుంది. భాషే లేకపోతే ప్రతివ్యక్తీ మృగావస్థతో ప్రారంభించి ఆ అవస్థతోనే అంతరించాల్సి వచ్చేది. కనుక మానవ స్వభావాన్ని తీర్చిదిద్దే అంశంగా భాషా స్వరూపాన్ని పరిగణించవచ్చు అభ్యాసక్రమంలో సమాజ సభ్యులు భాషను ఆర్జిస్తున్నారు.శిశువులు, పెద్దల నుండి గ్రహించి కాలక్రమాన స్వీయానుభవంతో తరువాతి తరాలకు అందిస్తారు. ఈ విధంగా భాష సంస్కృతి పరంపర ద్వారా ప్రాప్తమవుతుంది. కొన్ని భాషల మనుగడ ప్రశ్నార్థకమౌతున్న ఈ తరుణంలోభాషల పునరుజ్జీవనానికి, శాశ్వతత్వానికి సాంకేతికత ఒక వెలుగురేఖలాంటిది. ఈ సాంకేతికయుగంలో సాంకేతికత చొరబడని రంగం ఏదీ లేదు. వేగానికి, కచ్చితత్వానికీ, శాశ్వతత్వానికీ టెక్నాలజీ ఒక ఉపకరణం.

తనదైన భాషతోనే రాష్ట్రానికి గుర్తింపు లభిస్తుంది. రాష్ట్రప్రజలకు స్వీయవ్యక్తిత్వం చేకూరుతుంది. మూడువేల సంవత్సరాల సగర్వ సంస్కృతి, చరిత్ర గల భారతదేశపు అత్యుత్తమ తెలుగుజాతి ఈనాడు ఒక సంకట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఐక్యరాజ్యసమితికి చెందిన విద్యాసాంస్కృతిక మండలి (యునెస్కో) త్వరలో మృతభాషల్లో చేరబోయే కొన్ని భాషల పట్టికలో తెలుగును కూడా చేర్చిందంటే, తెలుగుభాష, తెలుగుజాతి ఎంతటి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందో అర్థమవుతుంది. ప్రపంచీకరణ నేపథ్యం, ప్రజల భావదారిద్ర్యం, సంస్కృతి ప్రేమికులు కాని పాలకుల విధానాలు, అమలుకు నోచుకోని చట్టాలు, చేవచచ్చిన భాషాసంఘాలు, వేషంలోగాని, భాషలోగాని తెలుగుతనం ఏ మాత్రమూ కనబడని బుల్లితెర ప్రయోక్తలు, విష సంస్కృతిని వ్యాపింపజేసే వెర్రిమొర్రి సినిమాలు కొంతమేరకు తెలుగును చంపే

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

బాధ్యతను తమవంతు కృషిగా కొనసాగిస్తున్నాయి. ఒక భాషపై ఆ జాతి జనులు చూపుతున్న గౌరవాన్ని బట్టి వారి సంస్కృతిని అంచనా వేయవచ్చు. ఎందుకంటే భాషలేకుండా సంస్కృతి, కళలు, చరిత్ర, కవులు, చరిత్ర నిర్మాతలు, వేషభాషలు, ఆచారవ్యవహారాలు ఏమీ మిగలవు. కనుక మూడువేల సంవత్సరాల సగర్వ సంస్కృతి, చరిత్ర గల భారతదేశపు అత్యుత్తమ తెలుగుజాతి నిరంతరం వెలుగుజాతిగా ఉండాలంటే తెలుగు భాషా పరిరక్షణ ఒక ఉద్యమంగా సాగాలి. ప్రతి తెలుగు వాడు ఉద్యమ కార్యకర్త కావాలి. ముద్రణామాధ్యమం మాత్రం తెలుగును బ్రతికించుకొనే దిశగా కృషిచేస్తోందని చెప్పవచ్చు. కొత్త తెలుగుపదాలు, కొత్త వ్యక్తీకరణలు, కొత్త సమాసాలు ప్రజలకు పరిచయం చేయడంలో ముద్రణామాధ్యమం సృజనాత్మకంగా పనిచేస్తోంది.

వాడుకలేనిభాష వెనుకబడుతుంది. వాసి తరిగి, వాడి కోల్పోయి, గాడి తప్పి క్రమేణా మరుగున పడిపోతుంది. వేగంగా మారుతున్న సాంఘిక అవసరాలకు అనుగుణంగా భాషను అనుసంధానించుకోకపోతే ప్రపంచంలో మన ఉనికిని చాటుకోవడానికి అన్యభాషే ఆధారమౌతుంది. అలాంటి పరిస్థితి తెలుగుకు రాకూడదనే సత్సంకల్పంతో తెలుగుకు సాంకేతిక పరమైన నొగసులద్దుతున్నారు యువ సాఫ్ట్‌వేర్ నిపుణులు. మొదటి నుంచీ కంప్యూటర్ టెక్నాలజీ నిర్మాణానికి, వినియోగానికి వాడుతోంది ఆంగ్లాన్నే. ఈ సమయంలో తెలుగు టెక్‌ను అభివృద్ధి చేసి అంతర్జాలంలో తెలుగు వినియోగానికి తెరతీశారు. ఆధునిక మానవజీవితంలో అంతర్భాగమైన అంతర్జాలంలో తెలుగు ప్రస్థానం అప్రతిహతంగా సాగుతూ ఎండకు ఎండి వానకు తడిసి శిథిలమైపోతున్న శాసనాలు, కాలపరీక్షకు తట్టుకోలేని తాళపత్రాలు, ఆలనాపాలనకు దూరమై చెదలు పట్టిన పుస్తకాలు అజరామరమై తెలుగుభాషాభిమానులకు ఊరట కలిగిస్తున్నాయి.

లేఖిని. ఆర్గ్, కూడలి. ఆర్గ్ లాంటి వెబ్‌సైట్లు, తెలుగు వికీపీడియా (ఆన్‌లైన్ తెలుగు విజ్ఞాన సర్వస్వం), మాడ్యులర్ తెలుగు కీ బోర్డులు తెలిసినవారు కొత్తగా నేర్చుకోవాల్సిన అవసరం లేకుండా యూనికోడ్‌లో టైప్ చేయగలిగే ఉపకరణాలను వీరు సృష్టించారు. అంతేకాకుండా తెలుగు పదం. ఆర్గ్ అనే వెబ్‌సైట్ తెలుగు నూతన పద సృష్టి కోసం స్థాపించిన వెబ్‌సైట్ తెలుగు నిఘంటువులను, వ్యుత్పత్తి కోశాలను అందుబాటులో ఉంచి పదసృష్టిచేసే వారిని ప్రోత్సహిస్తున్నది. తెలుగులో బ్లాగులు రాయాలనుకునే వారికి కరదీపికలా ఉపయోగపడే 'బ్లాగు పుస్తకాన్ని' ప్రచురించారు. తెలుగు కంప్యూటర్ టైపింగ్‌ను నేర్చుకోవాలనుకునే వారికోసం

అన్‌లైన్ ట్యూటర్ కోడ్‌ను తయారుచేశారు. కంప్యూటర్ పారిభాషిక పదాలకు తెలుగు సమానార్థకాలను సూచించే నిఘంటువును కూడా రూపొందించారు. సృష్టి, సంహిత అనే యూనికోడ్ ఖతులను తయారుచేశారు. వర్డ్‌ప్రెస్, లాంచ్ పాడ్‌లను తెలుగుచేయడానికి కృషిచేస్తున్నారు. లినక్స్‌ను అభివృద్ధి చేసి తెలుగు ఓయస్‌ను రూపొందించడం, అన్ని అప్లికేషన్స్‌లో తెలుగు ఇంటర్ఫేస్‌ను అందుబాటులో ఉంచారు. తెలుగు లిప్యంతీకరణ సాధనాలను తయారు చేశారు. తెలుగు ఓ కె ఆర్ (ఆప్టికల్ కారెక్టర్ రికగ్నిషన్)ను రూపొందించడం కోసం కృషి చేస్తున్నారు. 'బంతి' పేరిట ఇప్పటికే ఈ ప్రాజెక్టు మొదలైంది. పీసీక్వెస్ట్ లినక్స్ తెలుగు వెర్షన్‌ను తయారుచేశారు. తెలుగు కంప్యూటింగ్‌పై ఆసక్తి పెంచుకొని తెలుగుకు విస్తృతిని, శాశ్వతత్వాన్ని కల్పించే దిశగా సాగుతున్న కొన్ని కార్యక్రమాలివి.

ప్రజానీకంలో ముప్పైశాతానికి తమభాష చదవడం, రాయడం రాకపోతే ఆ భాషకు చేటుకాలం దాపురించినట్లేనని యునెస్కో హెచ్చరిస్తోంది. మన మురిపాల తెలుగుకు అటువంటి దురవస్థ కలగకుండా చేయాల్సింది ఎంతో ఉంది. ఏ భాషాభివృద్ధికైనా వ్యూహరచన అవసరం. 'కర్ణాటక' లో కన్నడ భాషాభివృద్ధికి విస్తృతాధికారాలతో ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవతరించింది. కన్నడ ప్రాధికార సమితికి విస్తార నిధులిచ్చారు. భాషాభివృద్ధి, పాలనభాష అమలు నిమిత్తం తాలూకాస్థాయిద్వారా అంచెలవారీ ప్రభుత్వ యంత్రాంగాన్ని కొలువు తీర్చారు. ఆ తరహా విశేషమైన చొరవ కొరవడిన కారణంగా తెలుగువెలుగులు వెలవెలబోతున్నాయి. ఆధికార భాషా వారోత్సవాలు, అధికారభాషపై చర్చావేదికలు లాంటి కార్యక్రమాల్లో చిత్తశుద్ధి లోపించడం, తెలుగు బోధకులపట్ల చూపించే చిన్నచూపు, పాఠశాలల్లో తరగతుల కాలక్రమ పట్టికలో తెలుగు బోధనకు కేటాయించే గంటల్లో కోతలు వలన అటు సమాజంలోనూ, ఇటు పాఠశాలల్లోనూ, ప్రజల్లోనూ, విద్యార్థులలోనూ మాతృభాష పట్ల నిరాసక్తత నెలకొంటోంది.

అమ్మ భాషను సక్రమంగా నేర్చుకొంటే ఎన్ని భాషలైనా సులువుగా అలవడతాయని, మాతృభాషాజ్ఞానం లేకపోతే ఏ సబ్జెక్టు/విషయం సరిగా బోధపడదనీ భాషాశాస్త్రవేత్తలు ఋజువు చేసిన విషయం. పచ్చని చెట్టంటూ ఉంటే కదా చిలకలు వచ్చివాలేది అమ్మభాష కూడా అంతే. జ్ఞానసముపార్జనకు, అవసరమైన ఆలోచనకు ఆది అదే. కనుక తెలుగు బోధకులు బోధనలో కొత్త పంథాను అనుసరిస్తూ విద్యార్థులను ఆకట్టుకోవాలి. 'చేసి చూపడం' ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వాలి. అమ్మఒడిలో జోలపాటతో మొదలయ్యే భాషా బోధన శిశువు పెరిగే కొద్దీ జోలపాటస్థాయిని దాటి ఎన్నో తీరుల్లో సాగుతుంది. జాతికి శ్వాస భాష. ఏ భాషకైనా జనం నోళ్లలో

నానే జాతీయాలు, పొడుపు కథలు, సామెతలు, గేయాలు ఆయువుపట్లు. ఇవే భాషకు ప్రాణం, ఆధారం. తరగతి గదిలో ఉపాధ్యాయుడు కేవలం భాషను రాయగలిగే, మాట్లాడగలిగే విద్యార్థులను మాత్రమే కాక ఏ సందర్భానికైనా అతికినట్లు సరిపడే అందమైన భాషను మాట్లాడే విద్యార్థులను తయారుచేయాలి. పిల్లల్లో చురుకుదనం, వివేచనాశక్తి పెంచే విధంగా భాషాబోధన ఉంటే వారికి సాహిత్యంపై చక్కని అభిరుచి ఏర్పడుతుంది.

నేటి బాలలే రేపటిపౌరులు కనుక మాతృభాషా పునాదిని తెలుగుబోధకులు గట్టిగా, సృజనాత్మకంగా వేయాలి. భాష పట్ల ప్రేమను, మమకారాన్ని పెంపొందింపచేయాలి. పిల్లలు ఏ మాధ్యమంలో చదువుతున్నా ఇంట్లోనూ, బంధుమిత్రులతోనూ చక్కని తెలుగులో మాట్లాడమని అమ్మానాన్నలు ప్రోత్సహించాలి. మన భాషాసంస్కృతుల గురించి వారి స్థాయిలో మన మాటల్లో యధాలాపంగా చెబుతుండాలి. బాలగేయాలు, కథలు, సామెతలను సందర్భానుసారంగా చెబుతూ ఆసక్తిని పెంచాలి. ఇంట్లోతాను మాట్లాడే యాసతో కూడిన భాషతోనే పూర్వ ప్రాథమిక స్థాయి విద్యనందించాలి. ఆమేరకు పఠనాంశాలను స్థానిక జిల్లా అధికారులు, భాషావేత్తలు రూపొందించి ముద్రించేలా మార్గదర్శకాలు రూపొందించాలి. దీనివల్ల విద్యార్థికి మాండలిక అసమానతలు, భేదాలు, మానావమానాల ప్రసక్తి లేకుండా చదివే చదువు పట్ల విశ్వాసం, తృప్తి కలుగుతాయి.

తెలుగు మాధ్యమంలో చదివినవారిని ప్రత్యేకంగా ప్రభుత్వం గుర్తించి ఉపాధి అవకాశాలను కల్పించాలి. ప్రాంతీయభాషా పరీక్షలో ఉత్తీర్ణులైతే తప్ప పదోన్నతి పొందలేరన్న నిబంధన అఖిలభారత సర్వీసుల్లోని అధికారులకున్నట్లే ప్రజలతో నిత్యం సంబంధ బాంధవ్యాలు కలిగివుండే అన్ని వృత్తుల వారూ ఉన్నత విద్యాస్థాయిలో తెలుగును చదివే విధంగా చర్యలు తీసుకోవాలి.

**ముగింపు:** ప్రతి రంగంలోనూ వ్యావహారిక పదకోశాలు, సాంకేతిక పదకోశాలు, నిఘంటువులు, తులనాత్మక పదకోశాలు రూపొందించాలి. అధికారభాషా సంఘం, రాష్ట్ర సాంస్కృతిక శాఖలు క్రియాశీలమవ్వాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, తీర్మానాలు, నిర్ణయాలు తెలుగులోనే వెలువడేలా ఒత్తిడి తీసుకురావాలి.

తెలుగులో పరిశోధనలను, ప్రచురణలను లలితకళలను ప్రోత్సహించేందుకు పరిషత్తులు ప్రాచ్యకళాశాలలను ప్రోత్సహించాలి. సంస్కృతీ సంప్రదాయాల ప్రచారానికి సంచార

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలి. తెలుగు బోధకులకు పదోన్నతులు లాంటి ప్రోత్సాహకాలను కల్పించాలి. భాషోద్యమాలు గ్రామస్థాయికి వెళ్ళి సదస్సులలో గోష్ఠుల్లో పల్లెప్రజలకు ప్రాధాన్యతనివ్వాలి. వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. తెలుగును ఎందుకు చదువుకోవాలి? తెలుగు గొప్పతనమేమిటి? అనే ప్రశ్నలకు తడముకోకుండా సమాధానమీయగలిగే విధంగా భాషావ్యవహర్తలు భాషాభిమానులు తొణికిసలాడాలి. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగాలు, పత్రికలు, ప్రసారమాధ్యమాలు వ్యక్తుల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా తెలుగుకోసం కృషి జరిగే వాతావరణాన్ని సృష్టించాలి. మొత్తం మీద కుటుంబం, సమాజం, సాంస్కృతిక, విద్య, వ్యవహారాలు, ప్రభుత్వమనే ఆరు కోణాల నుంచి నిర్మాణాత్మక కృషి జరిగితేనే తెలుగుభాషా పరిరక్షణ సాధ్యమవుతుంది. తెలుగు కలకాలం మనుగడ సాగించడానికి మంచి ప్రణాళికతో పాటు సాంకేతికత యొక్క తోడ్పాటు ఎంతో అవసరం.

**ఆధార గ్రంథాలు:**

1. విద్యాపారిభాషిక పదకోశము, Dr.I.V. Radha Krishna Murthy, Dr.Y.G. Padmavathi, 2005, Neelkamal Publications Pvt.Ltd, Hyderabad.
2. వ్యాసవల్లరి, ఎన్.ఎస్.రాజు, 2016, శ్రీసత్య ప్రచురణలు, హైదరాబాద్.
3. ఆధునిక తెలుగు భాషా శాస్త్ర విజ్ఞానం, ఆచార్య నేతి అనంతరామశాస్త్రి, ఓరియంట్ లాఙ్మన్.